

# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : రూ.2/- | 08-04-2024 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## మూగబోయిన మణిపూర్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- మణిపూర్ రాష్ట్రంలో గత ఏడాది అల్లర్లతో అట్టుడికిపోయింది. మైతీ, కుకీ తెగల మధ్య గొడవలతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఈ దాడుల్లో 219 మంది చనిపోయారు. ఇంకా వేల మంది పునరావాస శిబిరాల్లోనే ఉంటున్నారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆందోళన కొనసాగింది. ఇక, ప్రస్తుతానికి గొడవలు సద్దుమణిగినా ఎప్పుడేం జరుగుతుందో అనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు రావడంతో మణిపుర్‌లో 2 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఒక నియోజకవర్గంలో పూర్తిగా, మరో నియోజకవర్గంలో సగ భాగానికి ఈ నెల 19వ తేదీన పోలింగ్ జరగనుండగా.. మిగిలిన సగ భాగానికి ఈ నెల 26న పోలింగ్ జరగనుంది. అయితే, పోలింగ్‌కు ఇంకా రెండు వారాలే సమయం ఉంది. అయినా, ఆ రాష్ట్రంలో ఎన్నికల హడావుడి కనిపించడం లేదు. ఎక్కడా ర్యాలీలు, సభలు, కనీసం పోస్టర్లు కూడా కనిపించడం లేదు అయితే, ఎన్నికల సమయంలో కనిపించే హడావుడి మణిపుర్‌లో ఎక్కడా కనిపించడం లేదు. ఇక, ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన హోర్డింగులు మాత్రమే కనిపిస్తున్నాయి. మణిపుర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. అక్కడ ప్రచారం చేసేందుకు జాతీయ స్థాయి నేతలెవరూ వెళ్లడం లేదు.. ఎందుకంటే, అక్కడ మళ్లీ భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తే.. మళ్లీ ఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉంది.. శాంతిభద్రతలు అదుపు తప్పుతాయనే భయంతో ఏ పార్టీ రిస్కు తీసుకోవడం లేదు.

# విద్యాహక్కు చట్టం అమలు ఏది?

- చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు
- చట్టం సక్రమంగా అమలు కావడంలేదు
- దేశంలో పాఠశాల మొహమే చూడని 6 కోట్ల మంది పిల్లలు
- ఉపాధ్యాయుల కొరతతో విద్యా రంగం దురవస్థలపాలు అవుతున్నది
- పనుల్లో, గనుల్లో, కార్ఖానాల్లో కర్మాగారాల్లో పని చేస్తున్న బాలకార్మికులు
- బడి ఈడు పిల్లలందరూ బడిలో కొనసాగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 07:- పాఠశాలలకు వెళ్లాల్సిన బడి ఈడు పిల్లలు బడిలో చేరడం, చేరినవారు కొనసాగడం, వారందరూ ఆనందంగా అర్థవంతంగా నేర్చుకోవడానికి



అనువైన, ప్రోత్సాహకరమైన ,స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడానికి 13 ఏళ్ల క్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. 6-14 వయసు గల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈ చట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలన్నీ పాతిక శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే ఈ చట్ట నిబంధనను ఖాతరు చేస్తున్న వారు కనిపించడం లేదు. అడ్డంగా చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో 6 కోట్ల మంది పిల్లలు పాఠశాల మొహమే చూడడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యా హక్కు చట్టం అమలులోని సాధకబాధకాలను సమీక్షించాల్సిన తరుణమిది. సమాజంలో



కొంత మంది పిల్లలు బడి బయట ఉండడం, బాల కార్మికులుగా పనుల్లో, కారా?నాల్లో, గనుల్లో పని చేయడం వారి ప్రవేశానికి పాఠశాల నియమ నిబంధనలు అడ్డంకి రావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక హక్కుగా మారిన విద్యను పిల్లలు అందరూ పొందడానికి 'ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కుల చట్టం -2009' అనే చట్టం ఏప్రిల్ 1, 2010 నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి

2..

# మా దేశ ఎన్నికల్లో భారత్ వేలుపెట్టింది.. కెనడా ఆరోపణ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారత్, పాక్ జోక్యం చేసుకున్నాయంటూ ఆ దేశ స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. చైనా జోక్యంపై నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు ఏర్పాటు చేసిన స్వతంత్ర కమిషన్.. భారత్ పేరును కూడా దర్యాప్తులో చేర్చింది. దీంతో ఇండియా, కెనడాల మధ్య ఇప్పటికే దిగజారిన దౌత్య సంబంధాలు మరింత అధ్వానంగా మారనున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కెనడా చేసిన ఆరోపణలు నిరాధారమంటూ భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది.




**అసలేం జరిగిందంటే..**


కెనడాలో 2021 లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకుందని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసిందని అక్కడి ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ప్రధాని జస్టిన్ ట్రూడో ఓ విచారణ కమిషన్ ను ఏర్పాటు చేశారు. కెనెడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ (సీఎస్ఐఎస్) ఆధ్వర్యంలో స్వంతంత్ర కమిషన్ ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించింది. కెనడా ఎన్నికల్లో చైనా నిజంగానే జోక్యం చేసుకుందా.. ఏమేరకు ప్రభావం చూపించిందనే విషయంపై గత కొంతకాలంగా దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఈ కమిషన్ తన దర్యాప్తులో భారత్, పాకిస్థాన్ పేర్లను కూడా చేర్చడం వివాదాస్పదంగా మారింది. తమ దేశ ఎన్నికల్లో భారత్ పాక్ లు కూడా వేలు పెట్టాయని ఆరోపించింది. చైనా, రష్యాల పేర్లనూ ప్రస్తావిస్తూ.. ఈ విషయంపైనా దర్యాప్తు జరపనున్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఆరోపణలను భారత్ సహా ఆయా

2..

# పాకిస్తాన్‌లో మారణహోమం

**వేర్వేరు ఘటనల్లో 18 మంది మృతి**


న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- దాయాది దేశం పాకిస్తాన్ వరసగా తీవ్రవాద దాడులతో అట్టుడుకుతోంది. ముఖ్యంగా ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్తాన్ ప్రావిన్సుల్లో మిలిటెంట్లు విరుచుకుపడుతున్నారు. ఈ రెండు ప్రావిన్సుల్లో గత రెండు రోజులుగా జరిగిన దాడుల్లో మొత్తం 18 మంది మరణించారు. ఇందులో ఆరుగురు భద్రతా సిబ్బంది ఉండగా.. 12 మంది ఉగ్రవాదులు ఉన్నారు. సీనియర్ పోలీస్ అధికారితో సహా ఆరుగురు పోలీసులు మరణించినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. బలూచిస్తాన్ ప్రావిన్సులో జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో నలుగురు ఉగ్రవాదులు హతమైనట్లు పాకిస్తాన్ సాయుధ దళాల మీడియా



2..

# ఇది "తుక్డే తుక్డే గ్యాంగ్" భాష కాంగ్రెస్‌పై విరుచుకుపడిన ప్రధాని

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఇటీవల జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు రాజస్థాన్ జైపూర్‌లో జరిగిన రాజకీయ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడుతూ ప్రధాని మోడీ జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడాన్ని ప్రశ్నించారు ఖర్గే చేసిన వ్యాఖ్యలపై ఆదివారం బీహార్ లోని నవాడాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. అంతకుముందు మోడీ ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ రాజస్థాన్ ప్రజలకు



ఆర్టికల్ 370తో సంబంధం ఏంటని ఖర్గే ప్రశ్నించారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ కాశ్మీర్ అంశంతో ఇక్కడి ప్రజలకు ఎందుకు సంబంధం లేదని ఖర్గేని అడిగారు "కాంగ్రెస్ అధ్యక్షుడు రాజస్థాన్ వచ్చిన తర్వాత ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం వల్ల ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. అది వినడానికి నేను

2..

# రాహుల్ గాంధీకి సలహా ఇచ్చిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- లోక్‌సభ ఎన్నికలు-2024 సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) విమర్శలు గుప్పించారు. రాబోయే ఎన్నికల్లో హస్తం పార్టీ ఆశించిన ఫలితాలు రాకపోతే వెనక్కి తగ్గే విషయాన్ని రాహుల్ గాంధీ పరిశీలించాలని పీకే సూచించారు. ఆచరణాత్మక ప్రయోజనాల కోసం రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని నడుపుతున్నారని అన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి మేలు జరగకపోయినప్పటికీ రాహుల్ పక్కకు తప్పుకోవడం లేదు, పార్టీని నడిపించే అవకాశం ఇతరులెవరికీ ఇవ్వడంలేదని అన్నారు. ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమనేది తన అభిప్రాయమని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు. విజయం లేకుండా గత 10 ఏళ్లుగా పనిచేస్తున్న రాహుల్ గాంధీ విరామం తీసుకోవడం వల్ల నష్టం

2..



# సీఎం వైఎస్ జగన్‌కు ఎన్నికల సంఘం నోటీసులు





విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలకు గానూ జగన్‌ను నోటీసులు ఇచ్చారు. వైఎస్ జగన్ తన ప్రసంగాల్లో చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ మూడో తేదీన చిత్తూరు జిల్లా పూతలపట్టులో జరిగిన మేమంతా సిద్ధం సభలో చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం నేతలు ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేశారు పూతలపట్టు సభలో చంద్రబాబుపై సెటైర్లు వేసిన జగన్ చంద్రబాబును అరుంధతి సినిమాలోని విలన్ క్యారెక్టర్‌తో పోల్చారు.అరుంధతి సినిమాలో సమాధి నుంచి లేచివచ్చిన పశుపతిలా ఐదేళ్ల తర్వాత అధికారం కోసం పసుపుపతి వస్తున్నారంటూ చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. అలాగే

2..

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి.. తెలుగు దినపత్రిక
08 -04-2024

# విద్యాహక్కు చట్టం అమలు ఏది?

వచ్చింది. చట్టం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ అప్పటి ప్రధాన మంత్రి మాట్లాడుతూ జాతి, మత, కులాలకు అతీతంగా దేశ బాలలందరినీ బడిలో చేర్పించి నాణ్యమైన విద్యను చట్టం ద్వారా అందిస్తామని అన్నారు. కానీ నేటికీ చట్టం ప్రధాన ఉద్దేశం నెరవేరలేదు. చట్టం సక్రమంగా అమలు కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో 6% నిధులను విద్యాభివృద్ధికి కేటాయించాలి. అరకొర కేటాయింపులతో అద్భుత ఫలితాలు సాధించడం సాధ్యం కాదనే



విషయాన్ని గతం లో సుప్రీం కోర్టు తేల్చి చెప్పినా కూడా ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కేటాయిస్తున్న నిధులు పేలవం గా ఉంటున్నాయి. నేటికీ ప్రాథమిక పాఠశాల లేని గ్రామాలు, మౌలిక సదుపాయాలు లేమి, ఉపాధ్యాయుల కొరతతో విద్యా రంగం దురవస్థలపాలు అవుతున్నది. కరోనా కాలంలో దేశంలో 92 లక్షల మంది బాలబాలికలు బడికి దూరం అయ్యారని పలు గణాంకాలు విశ్లేషణ చేస్తున్నాయి. అలాగే వందకు పాతిక శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడిమానివేస్తున్నట్లు మన రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఈ చట్టం అమల్లో భాగంగా బడి ముఖం చూడని పిల్లలకు పాఠశాలలో చేర్పించేందుకు ఉద్దేశించిన పథకం సమగ్ర శిక్ష అభియాన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఎందుకు కొరగానిదిగా మారింది.

విద్యా హక్కు చట్టం సెక్షన్ 12 ప్రకారం దేశంలోని ప్రతి కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఇందులో భాగంగా వికలాంగులు, అనాథలు, వీధి బాలలకు 5 శాతం, ఎస్‌సి బాలలకు 10%, గిరిజన బాలలకు 4%, వెనుకబడిన వర్గాల పిల్లలకు 6% సీట్లను ఉచితంగా కేటాయించాలి. కానీ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కనీసం 10 శాతం పాఠశాలలు కూడా ఈ చట్టం నిబంధనలను పాటించడం లేదు. అలాగే సెక్షన్ 13 ప్రకారం ప్రాథమిక స్థాయిలో వివిధ పాఠశాలల్లో పిల్లల ఎంపిక కొరకు ఎలాంటి ఎంట్రన్స్‌లను నిర్వహించకూడదు. కానీ ఈ చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తూ మన రాష్ట్రంలో గురుకుల, ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ఎంపిక కోసం ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం ఎలాంటి క్యాపిటేషన్ రుసుములు తీసుకోకూడదు. కానీ ఈ చట్టం నిబంధనలు బేఖాతరు చేస్తూ డొనేషన్, అడ్మిషన్ ఫీజులను ఇబ్బడిముబ్బడిగా వసూలు చేస్తున్నాయి. అలాగే సెక్షన్ 18 ప్రకారం గుర్తింపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడపరాదు. అలా నడిపితే ఈ చట్టం నిబంధనల ప్రకారం జరిమానాలు వసూలు చేయవచ్చు. కానీ చాలా గ్రామీణ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు నెలకొల్పుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలను నడుపుతున్నారు. దీనిపై ప్రభుత్వాల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం సత్ఫలితాలను ఇవ్వాలంటే విద్యా హక్కు చట్టం సెక్షన్ 25 ప్రకారం మొదట పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రస్తుతం దేశంలో 9 లక్షల ఉపాధ్యాయ పోస్టులు, అలాగే రాష్ట్రంలో దాదాపుగా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

విద్యా హక్కు చట్టం నిబంధనలకు అనుగుణంగా వాటిని వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి. పనుల్లో, గనుల్లో, కార్ఖానాల్లో కర్మాగారాల్లో పని చేస్తున్న బాలకార్మికులను ఆపరేషన్ స్మైల్ వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు గుర్తిస్తూ బడి ఈడు పిల్లలందరూ బడిలో కొనసాగేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. పిల్లల



సంపూర్ణ వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా పాఠశాల విద్య ఉండాలి. అలాగే నిష్ట వంటి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలతో ఉపాధ్యాయ విద్యను మరింత అభివృద్ధిపరచాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం ఏకతాటిపై నిలిచి మొక్కవోని దీక్షతో కృషి చేస్తే విద్యా హక్కు చట్టం లక్ష్యాలు నెరవేరుతాయి.

# కెనడా ఆరోపణ

దేశాలన్నీ తిప్పికొట్టాయి. నిరాధార ఆరోపణలు చేస్తోందంటూ సీఎస్ఐఎస్ పై మండిపడ్డాయి.

దౌత్య సంబంధాలపై ప్రభావం..


గతంలో నిజ్జర్ హత్యకు సంబంధించి భారత్, కెనడాల మధ్య వివాదం నెలకొంది. తమ పౌరుడి హత్యలో భారత్ పాత్ర ఉందంటూ ట్రూడో అప్పట్లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై విచారణకు సహకరించాలంటూ భారత్ ను కోరినా స్పందించలేదని, ఆధారాలు సమర్పించినా తమ విజ్ఞప్తిని



లెక్కచేయలేదని విమర్శించారు. ఈ ఆరోపణలను కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. కెనడా నుంచి తమకు ఎలాంటి ఆధారాలు కానీ, విజ్ఞప్తులు కానీ అందలేదని తేల్చిచెప్పారు. తగిన ఆధారాలు పంపిస్తే విచారణకు తప్పకుండా సహకరిస్తామని చెప్పారు. ఈ విషయంపై వివాదం ముదిరి ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. ఓ దశలో కెనడా వెళ్లే భారత పౌరులు తమ నిర్ణయంపై పునరాలోచన చేయాలని, విద్యార్థులు కెనడాను అవాయిడ్ చేయాలని కేంద్రం అనధికారికంగా సూచనలు చేసింది. అదేవిధంగా భారత్ లో ఉన్న కెనడా పౌరులు జాగ్రత్తగా ఉండాలని, వీలైతే వెంటనే తిరిగి రావాలని ట్రూడో సర్కారు ఓ అడ్వైజరీ కూడా జారీ చేసింది. ఈ వివాదం ప్రభావం వాణిజ్యంపైనా పడింది. తాజాగా సీఎస్ఐఎస్ చేసిన ఆరోపణలతో కెనడా, భారత్ ల మధ్య దౌత్య సంబంధాలు మరింత దిగజారుతాయని దౌత్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మారణహోమం

విభాగం తెలిపింది. ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్సులోని దేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని కులాచీ తహసిల్‌లోని కోట్ సుల్తాన్ ప్రాంతంలో భద్రతా దళాల కాల్పుల్లో 8 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలిపారు. హతమైన ఉగ్రవాదుల నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలోని లక్కీ మార్వాత్‌లో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఒక సాయుధ దుండగుడు, డీఎస్పీ, ఇద్దరు పోలీసులు మరణించగా ఒక



కానిస్టేబుల్ గాయపడ్డాడు రంజాన్ పండగ సందర్భంగా పోలీస్ భద్రత తనిఖీల్లో భాగంగా రద్దీగా ఉండే పెషావర్-కరాచీ హైవేపై డీఎస్పీ గుల్ మహ్మద్, ఇతర పోలీసులతో కలిసి తాత్కాలిక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వారు చెక్ పాయింట్ నుంచి తిరిగి వస్తుండగా.. మంజివాల చౌక్ సమీపంలో పోలీస్ వ్యాన్‌పై సాయుధ వ్యక్తులు కాల్పులు జరిపారు. దీంతో డీఎస్పీతో సహా పలువురు పోలీస్లు మరణించారు.

లక్కీ మార్వాట్‌లో పోలీసులపై జరిగిన దాడిని ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. ఇది ఉగ్రవాదుల పిరికి చర్యగా అభివర్ణించారు. ఖైబర్ ఫఖ్తుంఖ్వా సీఎం అలీ అమీన్ గుండాపూర్ కూడా తీవ్రవాద దాడిని ఖండించారు. ఆగస్టు 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారాన్ని తాలిబాన్లు చేజిక్కించుకున్న తర్వాత రెండు దేశాల సరిహద్దులో ఉండే ఈ ప్రావిన్సు తీవ్రవాద దాడుల్ని ఎదుర్కొంటోంది. పాక్ తాలిబాన్లు ఆర్మీ, పాక్ పోలీసులు టార్గెట్‌గా దాడులకు తెగబడుతున్నారు. మరోవైపు బలూచిస్తాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఇదే విధంగా దాడులు జరుపుతోంది.

# రాహుల్ గాంధీకి సలహా


లేదని వ్యాఖ్యానించారు. ఒక సంవత్సరాలపాటు వేరొకరికి ఛాన్స్ ఇవ్వాలని సూచించారు. సోనియా గాంధీ ఇదే చేశారని అన్నారు.



1991లో తన భర్త రాజీవ్ గాంధీ హత్య అనంతరం రాజకీయాలకు దూరంగా ఉండాలని సోనియా గాంధీ నిర్ణయించుకున్నారని, పార్టీ బాధ్యతలను పీవీ నరసింహారావుకు అప్పగించాలని నిర్ణయించారని ప్రశాంత్ కిశోర్ గుర్తుచేశారు. రాహుల్ గాంధీ తనకుఅన్నీ తెలుసునని భావిస్తుంటారని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు. ఇతరుల సాయం అవసరమని గుర్తించకపోతే ఎవరూ వచ్చి సహాయం చేయలేరని అన్నారు. తాను అనుకున్నదే కరెక్ట్ అని రాహుల్ భావిస్తుంటారని, ఇతరులు దానిని అమలు చేయాలని కోరుకుంటుంటారని, కానీ అది సాధ్యమయ్యేది కాదని పీకే వ్యాఖ్యానించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న రాహుల్ గాంధీ ఇతరులకు అవకాశం ఇస్తాననే సందేశం ఇచ్చారని, కానీ అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారని పీకే వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియాకి వచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా కాంగ్రెస్ పునరుజ్జీవనం కోసం ప్రశాంత్ కిశోర్ గతంలో ప్రణాళిక అందించారు. అయితే ఆ వ్యూహాలను అమలు చేసేందుకు హస్తం పార్టీ విముఖత వ్యక్తం చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా కొనసాగలేనని తప్పుకున్న విషయం తెలిసిందే

# మెట్రో స్టేషన్‌లో వరుస సూసైడ్స్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఢిల్లీ మెట్రో స్టేషన్‌లో దారుణం చోటుచేసుకుంది. రైల్వే స్టేషన్‌లో విధి నిర్వహణలో ఉన్న సెంట్రల ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కు చెందిన ఓ ఆర్మీ జవాన్ తన వద్ద ఉన్న సర్వీస్ తుపాకీతో తనకు తాను కాల్చుకుని 2022 నుంచి విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మృతి చెందిన జవాన్ డిప్రెషన్‌లో ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే ఆయన ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ



ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఢిల్లీ విహార్ వెస్ట్ మెట్రో స్టేషన్లో ఆదివారం (ఏప్రిల్ 7) ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. స్టేషన్‌లో కుర్చీలో కూర్చుని ఉన్న జవాన్ తన వద్ద ఉన్న తుపాకీని తలకు గురిపెట్టుకుని కాల్చుకోవడం సీసీ కెమెరా వీడియోలో చూడొచ్చు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మృతుడు మహారాష్ట్రలోని గడ్చిరోలికి చెందిన సహరే కిషోర్‌గా పోలీసులు గుర్తించారు. ఢిల్లీ విహార్ వెస్ట్ మెట్రో స్టేషన్‌లో సహరే కిషోర్ కొనసాగుతున్నట్లు ఓ పోలీస్ అధికారి మీడియాకు తెలిపారు. కాగా గురువారం (ఏప్రిల్ 4) ఢిల్లీలోని నాంగ్లోయ్ మెట్రో స్టేసన్‌లో మరో సీఐఎస్ఎఫ్ జవాన్ ఇదే మాదిరి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. నంగ్లోయ్ మెట్రో స్టేషన్‌లో విధులు నిర్వహిస్తోన్న సిఐఎస్ఎఫ్ జవాన్ షప్రే కిషోర్ తనను తాను తుపాకీతో కాల్చుకుని మెట్రో స్టేషన్‌లోని బ్యాగేజీ స్కానింగ్ మెషిన్ సమీపంలో శవమై కనిపించాడు. రోజుల వ్యవధిలోనే ఇద్దరు జవాన్ల సూసైడ్ ఘటన రాజధాని నగరంలో కలకలం రేపుతోంది

# ఇది "తుక్డే తుక్డే గ్యాంగ్

సిగ్గుపడుతున్నాను. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో భాగం కాదా అని అన్నారు. కాంగ్రెస్ జాగ్రత్తగా వినాలి, బీహార్ నుంచి చాలా మంది యువకులు, ధైర్యవంతులు మాతృభూమి కోసం భారీ త్యాగాలు చేశారు. జమ్మూ కాశ్మీర్‌ని రక్షించడానికి ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారు అని ప్రధాని అన్నారు దేశంలో ఒక ప్రాంతంలో మరో ప్రాంతానికి సంబంధం ఏంటని అడుగుతున్నారని, ఇది



తుక్డే తుక్డే గ్యాంగ్ భాష అని ప్రధాని దుయ్యబట్టారు. అలాంటి వారిని క్షమించాలా.? అని ప్రశ్నించారు. ఖర్గే చెప్పిన మాటలు వినడం సిగ్గు చేటని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని చెప్పారు. ఏప్రిల్ 19న జరిగే తొలి విడత ఎన్నికల్లో బీహార్ లోని నవడా, గయా, ఔరంగాబాద్, జముయి లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది.

# స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్.

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 07 :- ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఉరవకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఓ, ఏపీఓల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# సీఎం వైఎస్ జగన్‌కు ఎన్నికల

చంద్రముఖిలా లకలక అంటూ రక్తం పీల్చేందుకు రెడీ అయ్యారని, నేరాలు చేయడం చంద్రబాబుకు అలవాటేనని జగన్ తన ప్రసంగాల్లో చంద్రబాబుపై విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఏపీ సీఈవో ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు అనుచిత వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని జగన్ మీద చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. వర్ల రామయ్య ఫిర్యాదుపై స్పందించిన సీఈవో చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు 48 గంటల్లో వివరణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్‌కు నోటీసులు ఇచ్చారు. గడువులోగా వివరణ ఇవ్వకపోతే.. చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ మీద చేసిన వ్యాఖ్యలకు గానూ ఇప్పటికే చంద్రబాబుకు సైతం ఈసీ నోటీసులు ఇచ్చింది. వైసీపీ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు చంద్రబాబుకు సైతం ఇప్పటికే నోటీసులు జారీ చేశారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
08 -04-2024

# దళితుల్లోనూ.. ఇంత వివక్షా?

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 06:- రాజ్యాధికారం దక్కని కులాలు అంతరించిపోతాయని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే చెప్పిన మాటలు ఎప్పటికి అక్షర సత్యమే . అట్టడుగు వర్గాలకు సైతం రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశంతో ఆయన దేశ పౌరులందరికీ ఓటు హక్కు కల్పించాడు. రాజ్యాంగ రక్షణతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారు. కానీ ఈ వర్గాల్లో కూడా నేటికీ అసమానతలు ఎదుర్కొంటున్నారు. భారత రాజ్యాంగం దళిత వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, ఈ వర్గాల్లో కూడా నేటికీ అసమానతలు ఎదుర్కొంటున్నారు. అందరం దళితులమేనన్న నెపంతో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో షెడ్యూల్డ్ కులాల్లో మాల మాదిగ కులాలే లబ్ది పొంది మిగతా కులాలు అణగదొక్కబడ్డాయి. ఇదే పలు కేంద్ర నివేదికలు సైతం రుజువు చేశాయి. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మూడు ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో ఇంతకాలం అన్యాయానికి గురైన ఉపకులాలను విస్మరించి, ఇన్నేళ్లుగా అధికారాన్ని అనుభవించిన మాల, మాదిగ కులాలే మాకంటే మాకు అన్యాయం జరిగిందని మాకే మొత్తం ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని పోరాడుతుండడాన్ని చూస్తే విస్మయం కలుగకమానదు. మళ్ళీ వీరే బహుజన రాజ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నమంటారు. ఇదేం న్యాయం? 2011 అధికారిక లెక్కల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర జనాభా 3,63,37,160 కోట్లు. ఇందులో షెడ్యూల్డ్ కులాల జనాభా 63,60,158 లక్షలు అంటే రాష్ట్ర జనాభాలో 17. 50 శాతం. దళితుల్లో మాదిగలు 25,09,992 లక్షలు అంటే 39 శాతం, రాష్ట్ర జనాభాలో 6.9 శాతం. మాలలు 17,05,448 లక్షలు అంటే 27 శాతం, రాష్ట్ర జనాభాలో 4.6 శాతం. ఇక ఇందులోనే అత్యంత వెనుకబడ్డ కులాల( ఉప కులాలు) జనాభా 21,44,718 లక్షలు. అనగా దళిత జనాభాలో వీరు 34 శాతం రాష్ట్ర జనాభాలో 5.9 శాతం మేర ఉన్నారు. ఇక్కడ మరొక అన్యాయం ఏమిటంటే మాల, మాదిగలకు కుల ధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ ఇస్తే ఉపకులాలకు మాత్రం ఆర్డీవో ద్వారా ఇస్తారు. దీనివల్ల ఉపకులాల ప్రజలు అధికారుల ఇబ్బందులకు తాళలేక లక్షలాది మంది ఉపకులాల ప్రజలు మాల, మాదిగ కుల పత్రాలు పొందడం వల్ల ఈ రెండు కులాల జనాభా అధికారిక లెక్కల్లో పెరిగింది. కానీ వాస్తవ జనాభా వీరికంటే ఎక్కువగా ఉంటుంది. అందుకే దళితుల్లో కులగణన చేయాలని ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నాం. ఇక రాజకీయ అవకాశాల విషయానికొస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 ఎంపీ స్థానాలు గానూ, 7 ఎస్సీ రిజర్వుడు, 294 ఎమ్మెల్యే స్థానాలలో 48 స్థానాలు రిజర్వుడు. వీటిని అధిక శాతంమాలలు దక్కించుకోగా, మాదిగలు ద్వితీయ స్థానంలో వినియోగించుకున్నారు. ఆనాటికి ఉపకులాల ఊసేలేదు. రాష్ట్ర విభజన తర్వాత మన తెలంగాణా రాష్ట్రంలో ఉన్న 119 అసెంబ్లీ స్థానాలలో 19 ఎస్సీ రిజర్వుడు కాగా,17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 3 స్థానాలు దళితులకు కేటాయించబడ్డాయి. ఈ మూడు స్థానాలలో అనేక దశాబ్దాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలో మాల సామాజిక వర్గానికి చెందిన గుడిసెల వెంకటస్వామి కుటుంబం, నాగర్ కర్నూల్ నుంచి మాదిగ సామాజిక వర్గం నుండి మంద జగన్నాథం, కంటోన్మెంట్ సికింద్రాబాద్ నుంచి మాదిగ సామాజిక వర్గానికి చెందిన నంది ఎల్లయ్య గార్లు ప్రాతినిధ్యం వహించారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత వరంగల్ పార్లమెంటు ఎస్సీ నియోజకవర్గం ఏర్పడింది ఇక్కడ నుండి కూడా ఎక్కువ మాదిగలే ప్రాతినిధ్యం వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోని, అసెంబ్లీ స్థానాలలో ఎస్సీ ఉప కులాల సంఖ్య నిర్ణయాత్మక శక్తిగా ఉంటుంది. 2018 పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ జనాభా అధికంగా ఉన్న అందులోనూ ఉపకులాల సంఖ్య అధికంగా ఉన్న పెద్దపల్లి నియోజకవర్గంలో మొదటిసారిగా ఎస్సీ ఉపకులమైన నేతకానీ కులానికి చెందిన బోర్లకుంట వెంకటేష్ నేతకు పార్లమెంట్ సభ్యునిగా అవకాశం లభించింది. కానీ ఆ పరిస్థితి నేడు లేదు. అందుకే ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో సామాజిక న్యాయ ప్రకారంగా ఒక స్థానం మాదిగలకు రెండవ స్థానం మాలలకు మూడవ స్థానం ఉప కులాలకు దక్కాలి. కానీ మాల మాదిగ కులాలకు చెందిన వారే మాకు అన్యాయం జరిగిందంటే మాకన్యాయం జరిగిందని వాదులాడుకుంటూ మా ఎస్సీ ఉపకులాలకు అవకాశం రాకుండా గొంతు నొక్కుతున్నారు. పైగా దళితులకు రిజర్వ్ చేయబడ్డ 19 అసెంబ్లీ స్థానాలలో పది స్థానాల్లో మాదిగలు ప్రాతినిధ్యం వహిస్తుండగా మిగతా తొమ్మిది స్థానాలలో మాలలు అధికారాన్ని అనుభవిస్తున్నారు. కానీ సామాజిక న్యాయం, జనాభా దామాషా ప్రకారం వెనుకబడ్డ దళిత ఉపకులాలకు ఆరు స్థానాలు దక్కాల్సి ఉండగా ఎక్కడా అవకాశమివ్వలేదు. ఒకవైపు మాలల వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మిగతా వెనుకబడ్డ దళిత కులాల కోసం వర్గీకరణ చేయాలని మాదిగ దండోర పేరుతో ఒక వర్గం ఉద్యమిస్తుంటే, ఎస్సీలను వర్గీకరించొద్దని మాల మహానాడు పేరుతో మరొక వర్గం ఉద్యమాలు చేస్తూ ఈ రెండు కులాలు ప్రభుత్వాల ఆధిపత్యం చెలాయిస్తూ మిగతా 57 కులాలను ఎదగనివ్వకుండా అణచివేస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర మంత్రుల వరకు ఈ రెండు కులాలే దళితుల ప్రయోజనాలు అనుభవిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు దళితుల్లో వెనుకబాటులో ఉంచబడ్డ ఈ కులాల పేర్లు బయటకు తెలియకుండా, ఈ కులాల సమస్యలు పరిష్కరించకుండా వీరికి మాదిగ ఉపకులాలు, మాలఉపకులాలనే ముద్ర వేసి వీరందరి ప్రయోజనాలు రెండు కులాలే పొందుతుండడం అన్యాయం, రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధం. ఈ నాటికి ఈ కులాల వారికి కనీసం నామినేటెడ్ పదవులు సైతం దక్కలేదు. ప్రభుత్వ పథకాలలో ఒక్క శాతం కూడా ఈ కులాలకు అందలేదు. ఈ కులాలన్నీ కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోయాయి. దళితుల్లోనే ఇంత వివక్ష, ఆధిపత్యం ఉంటే ఇక రిజర్వేషన్లు ఎవరికోసమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఈ వివక్షతను కొనసాగించకుండా వెనుకబడ్డ దళిత కులాల వృత్తులు సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పరచాలి. ఈ కులాలను ఉపకులాలుగా కాకుండా అత్యత వెనుకడిన షెడ్యూల్డ్ క్యాస్ట్గా గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, నామినేటెడ్ ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలను కేటాయించాలి. ఈ కులాలకు శాశ్వత న్యాయం చేకూర్చడానికి ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాల మాదిగ కులాలతో సంబంధం లేకుండా ఈ కులాలన్నింటిని 'ఏ' వర్గంలో చేర్చి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలి. ఇప్పటివరకు అధికారాన్ని అనుభవించిన కులాలు రిజర్వుడు స్థానాలను వదిలి ఇంతవరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించని కులాలకు అవకాశం కల్పించి తాము మాత్రం జనరల్ స్థానాల్లో పోటీ చేస్తే అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం జరుగుతుంది.



# సీఎం రమేష్‌కు షాక్

## 41ఏ కింద నోటీసులు. విచారణకు రావాలని ఆదేశాలు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఎన్నికల వేళ ఏపీలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అనకాపల్లి ఎంపీ స్థానానికి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న సీఎం రమేష్ మీద కేసు నమోదైంది. సీఎం రమేష్, చోడవరం అభ్యర్థి రాజుతో పాటు మరో ఆరుగురి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి సీఎం రమేష్‌కు 41ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు.ఈనెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు.అసలేం జరిగింది చోడవరంలో బుచ్చిరాజు అనే వ్యక్తి హెూల్‌సేల్ టైల్స్, మార్బుల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే ఆయన జీఎస్టీ సరిగ్గా కట్టడంలేదన్న సమాచారంతో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన అధికారుల బృందం గురువారం తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే ఆ వ్యాపారి సీఎం రమేష్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆయన తన అనుచరులతో హుటాహుటిన అక్కడికి చేరుకుని అధికారులను నిలదీశారు. సమాచారం ఇవ్వకుండా ఎలా తనిఖీలు చేస్తారంటూ వారిని ప్రశ్నించారు.దీంతో సీఎం రమేష్ తమ విధులకు అడ్డుపడ్డారని, బెదిరించారంటూ ఏపీ రెవెన్యూ ఇంటిలిజెన్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా చోడవరం పోలీసులు సీఎ రమేష్ మీద కేసు నమోదు చేశారు. సీఎం రమేష్‌తో పాటు చోడవరం టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు, టైల్స్ వ్యాపారి బుచ్చిరాజు, రామకృష్ణలతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదైంది.డీఆర్ఐ అధికారుల ఫిర్యాదు ఆధారంగా పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేసిన చోడవరం పోలీసులు.. శనివారం రాత్రి సీఎం రమేష్ 41ఏ నోటీసులు ఇచ్చారు. ఏప్రిల్ 9న విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే కేసుకు సంబంధించి సీఎం రమేష్ వెర్షన్ మరోలా ఉంది. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆ వ్యాపారిని కోటి రూపాయలు అడిగారని ఇవ్వకపోవడంతో కక్ష సాధిస్తున్నారంటూ సీఎం రమేష్ ఆరోపిస్తున్నారు. అలాగే ఆ వ్యాపారి ఇటీవలే వైసీపీ నుంచి టీడీపీలో చేరారని అందుకే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని చెబుతున్నారు.మరోవైపు సీఎం రమేష్ ఆరోపణలను ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఖండించారు.సీఎం రమేష్‌తో పాటు టైల్స్ కంపెనీ యజమాని బుచ్చిబాబుపై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.కడప రౌడీయిజం ఉత్తరాంధ్రలో చేద్దామని చూస్తే తాము చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.



# వైభవంగా ఉగాది ఉత్సవాలు

## మహాదుర్గగా శ్రీశైల భ్రమరాంబికా దేవి

శ్రీశైలం మన జనప్రగతి ఏప్రిల్ 07:- ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో ఉగాది మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రెండో రోజు ఆదివారం మహాదుర్గ దేవి అలంకారంలో శ్రీశైల భ్రమరాంబిక అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. నేటి సాయంత్రం కైలాసవాహంపై స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పురవీధులలో ఆది దంపతులకు గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయి.. స్వామివారి దర్శనానికి సుమారు 7 గంటల సమయం పడుతోంది.శ్రీభ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహెూత్సవాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. యాగశాలలో శాస్త్రోక్తంగా అర్చకులు, వేదపండితులు, ఈవో పెద్దిరాజు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది మహెూత్సవాల నేపథ్యంలో ఆలయానికి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. దీంతో స్వామివారి గర్భాలయ స్పర్శ దర్శనాలను అధికారులు నిలిపివేశారు.భక్తుల రద్దీకి అనుగుణంగా అందరికి స్వామివారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఈవో పెద్దిరాజు తెలిపారు. భక్తులందరికి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి 10 వరకు శ్రీశైలంలో ఉగాది మహెూత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటిరోజు శ్రీశైలం భ్రమరాంబాదేవి అమ్మవారికి మహాలక్ష్మి అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవార్లకు బృంగి వాహనసేవ నిర్వహించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు ఉత్సవాలు ముగిసే వరకు పలు ఆర్జితసేవా టిక్కెట్లను కూడా రద్దు చేశారు.ఈ ఉత్సవాల్లో మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. కాలినడకన శ్రీశైలానికి చేరుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా వీరి తాకిడి మరింత ఎక్కువగా ఉంది. కర్ణాటక నుంచి తండోపతండాలుగా భక్తులు శ్రీశైలానికి తరలివస్తున్నారు. అటు, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రాక ఎక్కువగా ఉంది.



# వ్యాధులు లేనంత మాత్రాన మీరు ఆరోగ్యంగా ఉన్నట్టేనా?

### గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఆరోగ్యం అంటే ఏమిటి? వ్యాధి లేని శరీరంబీ వణుకు లేని శ్వాసబీ ఒత్తిడి లేని మనస్సుబీ అవరోధం లేని తెలివితేటలుబీ వ్యామోహం లేని జ్ఞాపకశక్తిబీ అన్నింటిని తనలో కలిగి ఉండే అహంబీ దుఃఖం లేని ఆత్మ – వీటన్నింటినీ కలిగి ఉండటమే ఆరోగ్యం.ఆరోగ్యంగా ఉన్న మొగ్గ మాత్రమే అందమైన పువ్వుగా వికసిస్తుంది. అదే విధంగా, ఆరోగ్యవంతమైన జీవి మాత్రమే తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించగలదు. ఆరోగ్యాన్ని సంస్కృతంలో 'స్వాస్థ్య' అంటారు. దీని అర్థం తన (స్వ) ఆత్మలో (స్థ్య) స్థిరపడటం. మన చుట్టూ ఉన్న పర్యావరణం లేదా వాతావరణంబీ మన భౌతిక శరీరంబీ ప్రాణశక్తి లేదా ప్రాణంబీ మన ఆలోచనలు, సృజన, జ్ఞాపకాలు, భావోద్వేగాలను కలిగి ఉన్న మనస్సుబీ సూక్ష్మశరీరం అనే ఐదు స్థాయిలలో మన శరీరం ఉంటుందని ప్రాచీన గ్రంథాలు పేర్కొంటున్నాయి.మీరు ప్రాకృతిక నియమాలను ఉల్లంఘించినప్పుడు, లేదా గతంలో జరిగిన కర్మ ఫలితంగా శరీరంలో అనారోగ్యాలు వ్యక్తం అవుతాయి. కర్మ అనేది చైతన్యంలో ముద్రలు తప్ప మరొకటి కాదు, అది ఏదో ఒక అనారోగ్యం ద్వారా విడుదల అవుతుంది. ప్రకృతి నియమాలను పాటించకపోవడం అనారోగ్యానికి మరో కారణం. ఉదాహరణకు, మీరు ఒక్కొక సమయంలో ఒక్కో ఆహారం తినకూడదని మీకు తెలుసు, అయినా సరే మీరు వాటిని తింటారు. ఒత్తిడిని పెంచుకోకూడదని మీకు తెలిసినా సరే, శక్తికి మించిన ఆలోచనలు, పనులు పెట్టుకుంటారు. వస్తువులను ఆస్వాదించడానికి లేదా అనుభవించడానికి మన ఇంద్రియాలకున్న సామర్థ్యం పరిమితమైనది. మనం (ఇంద్రియాల) సామర్థ్యానికి మించి ఉపయోగిస్తే, అనారోగ్యం కలుగుతుంది. ఆహారం, వ్యాయామం, విశ్రాంతి %--% వీటి మధ్య సమతుల్యం లోపించినపుడు కూడా మనం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది.మనం తరచుగా పట్టించుకోని అంశం ఏమంటే, మన ఆరోగ్యానికి, శ్వాసకు, ప్రాణశక్తికి గల సంబంధం. జీవితం అంటేనే శ్వాస. ధ్యానం, ప్రాణాయామం వంటి సాధనల ప్రాథమిక లక్ష్యం మనలోని సూక్ష్మమైన ప్రాణశక్తిని వృద్ధి చేయడమే. మన ప్రాణశక్తి భావోద్వేగాల కంటే సూక్ష్మమైనది. అత్యంత సూక్ష్మమైన అంశాల గురించి జాగ్రత్త వహించినపుడు, మీరు స్థూలమైన వాటిని కూడా జాగ్రత్తగా చూసుకుంటారు. మీ శ్వాసను, ప్రాణశక్తిని జాగ్రత్తగా ఉంచుకుంటే మీ శరీరం కూడా బలాన్ని పొందుతుంది.శరీరంలోని తొంభై శాతం మలినాలు శ్వాస ద్వారా విడుదల అవుతాయి. అయినప్పటికీ మనం సాధారణంగా మన ఊపిరితిత్తుల సామర్థ్యంలో ముప్పై శాతం మాత్రమే ఉపయోగిస్తాం. మనల్ని సమూలంగా మార్చివేసి ఆరోగ్యంగా ఉంచగలిగే లోతైన రహస్యాలు శ్వాసలో ఉన్నాయి. ఉదాహరణకు, మనకు కలిగే ప్రతి భావోద్వేగమూ శ్వాసలోని నిర్దిష్టమైన లయకు అనుగుణంగా ఉంటుంది, అంతే కాదు, ఇది శరీరంలోని నిర్దిష్టమైన భాగాలను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ సంబంధాన్ని మనం చాలా సులువుగా గమనించవచ్చు. మనం సంతోషంగా ఉననప్పుడు మనలో ఏదో విశాలమైన భావం, దుఃఖంలో ఉన్నప్పుడు కుంచించుకుపోయిన భావన కలగడం మీరు గమననించవచ్చు. మనం తరచుగా ఈ భావోద్వేగాలను, అనుభూతలను అనుభవించినప్పటికీ, వాటికి శ్వాసకు గల సంబంధాన్ని గుర్తించము. మీ మనస్సును నేరుగా అదపు చేయడం సవాల్‌గా అనిపించినప్పుడు, దానిని శ్వాస ద్వారా పరోక్షంగా అదుపు చేయవచ్చు.మీరు శక్తిని ఆహారం, నిద్ర, విశ్రాంతి, శ్వాస అనే నాలుగు ప్రధాన మూలాల నుంచి పొందుతారు. శ్వాస ద్వారా శక్తిని పొందే విధానాలను నిర్దిష్టమైన వ్యాయామాల ద్వారా నేర్చుకోవచ్చు. సుదర్శన క్రియ వంటి పద్ధతులు శరీరంలోని ప్రతి కణాన్నీ ఉత్తేజితం చేస్తాయి. ధ్యానం ఆహ్లాదకరమైన మానసిక స్థితిని అందిస్తుంది. మన శారీరక, మానసిక శ్రేయస్సుకు ఇవన్నీ కీలకం. ప్రస్తుతం సుదర్శన క్రియ, ప్రాణాయామం సాధనలు రోగనిరోధక వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తాయో నిరూపించే పరిశోధనలు అనేక జరిగాయి. శ్వాస, మనస్సు –వీటిపై ధ్యాసపెట్టడం అనేది రోగనిరోధక శక్తిని పెంచుతుందనేసూచనలు ఉన్నాయి.శారీరక శక్తికి, మానసిక శక్తికి కావలసిన ముఖ్య వనరు ఆహారం. ఎలాగైతే మనం పీల్చే గాలి పరిశుభ్రంగా ఉండేలా చూసుకుంటన్నామో, అదే విధంగా మనం తినే ఆహారం – శరీరంలోకి పంపించే పదార్థాల గురించి శ్రద్ధ తీసుకోవాలి. 'అన్నదాతా సుఖీభవ' అని మనం ప్రార్థిస్తాం. అంటే, మన ఆహారాన్ని పండించేవారు, దానిని మన ఇంటికి అందించేవారు, దానిని వండి వడ్డించేవారు – అందరూ ఆరోగ్యంగా సంపన్నంగా ఉండాలని కోరుకుంటాము. రైతు దుఃఖిస్తూ, అనారోగ్యంతో ఉంటే దేశం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండలేదు. 'జైసా అన్న్ వైసా మన్' – మనం ఎటువంటి ఆహారం స్వీకరిస్తామో, ఆ విధంగా మనం ప్రవర్తిస్తామని భావం. ఆరోగ్యకరమైన ఆహారం అనేది కేవలం ఒక వస్తువు మాత్రమే కాద, ఆరోగ్యకరమైన జీవితానికి అది ఆధారం. సహజ వ్యవసాయం అనేది కేవలం ఆహారాన్ని పండించే విధానం మాత్రమే కాదు, అది భూమిని గౌరవించే, పోషించే మార్గం. సహజ, రసాయన రహిత వ్యవసాయంలో శిక్షణ పొందిన మన 22 లక్షల మంది రైతులు సహజ వ్యవసాయం సైతం లాభదాయకంగా ఉంటందని నిరూపించారు. దీని వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి, ఆరోగ్యకరమైన పంటలు పండుతాయి, రైతుతో పాటు వినియోగదారుని ఆరోగ్యం కూడా

# మేం పొమ్మన్న నేతలే టీడీపీకి దిక్కవుతున్నారు

**అంబటి రాంబాబు**

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 07:- మేం పొమ్మన్న నేతలను చంద్రబాబు రమ్మంటున్నారని, వాళ్లకు టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెడుతున్నారని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. లావు కృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి మా పార్టీ నుంచి వెళ్లి సైకిల్ ఎక్కారని గుర్తుచేశారు. టీడీపీకి అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు.



చంద్రబాబు, పవన్ లపై తాను విమర్శలు చేశానే తప్ప ఏనాడు వారిని తిట్టలేదని చెప్పారు. అయితే, చంద్రబాబు మాత్రం దిగజారి మాట్లాడుతున్నారని అంబటి మండిపడ్డారు. ఈమేరకు ఆదివారం మంత్రి అంబటి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో టీడీపీకి అన్నిచోట్లా తిరస్కారమే ఎదురవుతోందని చెప్పారు. చిన్న చిన్న సందుల్లో టీడీపీ మీటింగ్ లు పెట్టినా సరే జనం రావడమేలేదని అన్నారు. చంద్రబాబు ప్రచార సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ను విమర్శించే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. చంద్రబాబుకు సిగ్గు, శరం లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ అభ్యర్థుల పేర్లు కూడా చంద్రబాబుకు గుర్తులేవని అంబటి ఆరోపించారు. కన్నా లక్ష్మీనారాయణ వంటి టీడీపీ నేతలే చంద్రబాబును తిడుతున్నారని గుర్తుచేశారు.

**175 స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుంది..**

రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుందని, జగన్ మళ్లీ సీఎం అవుతారని అంబటి రాంబాబు జోస్యం చెప్పారు. సర్వేలు కూడా ఇదే విషయం వెల్లడించాయని గుర్తుచేశారు. ఓటమి ఖాయమని తేలిపోవడంతో చంద్రబాబు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారని చెప్పారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ కూడా ఓడిపోతారని అన్నారు. రెండు రోజులు ప్రచారం చేసి ఐదు రోజులు పడకేసే పవన్ కు రాజకీయాలు ఎందుకని అంబటి ప్రశ్నించారు.

**తనపై చేస్తున్న ఆరోపణలపై..**

ఈ సందర్భంగా తనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై అంబటి స్పందించారు. డబ్బుల కోసం రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్న చంద్రబాబు నాపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నాడని మండిపడ్డారు. సంక్రాంతి పండుగకు సంతోషంతో డ్యాన్స్ చేయడాన్ని కూడా ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారని విమర్శించారు. రోజుకు ఒక పార్టీతో డ్యాన్స్ చేసే చంద్రబాబు లాగా తాను పొలిటికల్ డ్యాన్సర్ ను కాదని అంబటి సెటైర్ వేశారు.

# బీఆర్ఎస్ కు షాకిచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే

హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 07:-భారత రాష్ట్ర సమితికి మరో షాక్ తగిలింది. ఖమ్మం సెగ్మెంట్లో ఆ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ఒకే ఒక అభ్యర్థి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. ఆదివారం బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన తెల్లం వెంకట్రావు.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కండువా కప్పి తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. వెంకట్రావుతోపాటు ఆయన సహచరులు కూడా



హస్తం పార్టీలో చేరారు. దీంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే సెగ్మెంట్లలో కారు ఖాళీ అయ్యింది.

తెల్లం వెంకట్రావు పార్టీ మారతారని కొద్ది రోజులుగా ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు కొంతకాలంగా వెంకట్రావు దూరంగా ఉన్నారు. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో వెంకట్రావు అనధికారికంగా పాల్గొనడం సంచలనంగా మారింది. ఈ సమావేశంతోనే వెంకట్రావు పార్టీ మార్పు కన్ఫామ్ అయింది. మణుగూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలోనూ వెంకట్రావు పాల్గొన్నారు.

# గుజరాత్ మోడల్?ను వదిలి పెట్టండి..

చెన్నై మన జనప్రగతి ఏప్రిల్ 07:- ప్రజలు గుజరాత్ మోడల్ విడిచి పెట్టి ద్రవిడ మోడల్ అనుసరించాలని మక్కల్ నీది మయ్యం అధినేత కమలహాసన్ పిలుపునిచ్చారు. భారత్ ఇకపై ద్రవిడ మోడల్ పాటించాలని పేర్కొన్నారు. డీఎంకే దక్షిణ చెన్నయ్ అభ్యర్థి తమిళచ్చి తంగపాండియన్‌కు సపోర్టుగా మైలాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. దేశ ప్రజలు 'గుజరాత్ మోడల్ గొప్పదని ఎప్పుడూ చెప్పలేదు.. కానీ ఇప్పుడు భారతదేశం ద్రవిడ నమూనాను అనుసరించాలన్నారు. మన హక్కులను సాధించుకోవాల్సిన టైం వచ్చింది అని చెప్పుకొచ్చారు. మిత్రపక్షాలు ఐక్యంగా పోరాడి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధిస్తాయని కమల్ హాసన్ ధీమా వ్యక్తం చేశారు.

అయితే, తమిళనాడులో కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం(డీఎంకే), మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం), విదుతలై చిరుతైగల్ చట్చి(వీసీకే), సీపీఐ, సీపీఎంలు భాగస్వామ్య పార్టీలుగా జత కట్టాయి. రాష్ట్రంలో ఏప్రిల్ 19వ తేదీన తొలి దశ ఎన్నికలు జరగబోతున్నాయి. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమిళనాడు రాష్ట్రంలోని 39 స్థానాలకు గాను డీఎంకే 20, కాంగ్రెస్ 8, సీపీఐ 2, సీపీఎం, ఐయూఎంఎల్ ఒక్కో సీటులో విజయం సాధించాయి. రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలవగా.. డీఎంకే 20 స్థానాల్లో పోటీ చేయగా అన్ని స్థానాల్లో గెలుపొందింది.


# రాయితీ ఎత్తేసి ప్రయాణికులకు షాకిచ్చిన హైదరాబాద్ మెట్రో

హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఎండల్లో కూల్ కూల్ గా ప్రయాణించవచ్చని అనుకున్న ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో షాకిచ్చింది. ఇప్పటి వరకు ఇస్తున్న రాయితీకి మంగళం పాడుతూ నిర్ణయం వెలువరించింది. ఉదయం, రాత్రి వేళల్లో ఇచ్చే 10 శాతం రాయితీని ఎత్తివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మెట్రో అధికారుల నిర్ణయంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. మెట్రోలో రెగ్యులర్ గా ప్రయాణించే వారికోసం గతంలో అధికారులో రూ.59 హాలిడే కార్డును తీసుకొచ్చారు. ఇది కొనుగోలు చేసిన వారికి ఉదయం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు, రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు చేసే ప్రయాణాల్లో టికెట్ పై 10 శాతం డిస్కౌంట్ ఇస్తుంది.అయితే, రాష్ట్రంలో ఎండలు పెరగడంతో బస్సులు, సొంత వాహనాల్లో వెళ్లేందుకు చాలామంది వెనకాడుతున్నారు. సిటీ వాసులు ప్రస్తుతం మెట్రో ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు. దీంతో మెట్రో రైళ్లలో రద్దీ పెరిగింది. ఈ రద్దీని క్యాష్ చేసుకోవడానికే మెట్రో అధికారులు హాలిడే కార్డును రద్దు చేశారని ప్రయాణికులు మండిపడుతున్నారు. వెంటనే రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.




# ఎమ్మెల్సీ చుట్టూ బిగుస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు!

హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 07:- తెలంగాణలో సంచలనమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో కొత్త విషయం బయటపడుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు పోలీసుల చుట్టూ తిరిగిన ఈ కేసు తాజాగా రాజకీయ నాయకులవైపు మళ్లింది. ఈ కేసులో త్వరలోనే ఓ ఎమ్మెల్సీకి నోటీసులు ఇచ్చేందుకు దర్యాప్తు అధికారులు రెడీ అవుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న విచారణలో హైదరాబాద్‌కు చెందిన ఓ ఎమ్మెల్సీ పేరు వెల్లడించినట్టు సమాచారం. ఫోన్ల ట్యాపింగ్‌కు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాన్ని దిగుమతి చేసుకునేందుకు ఆ ఎమ్మెల్సీ నిధులు సమకూర్చినట్టు నిర్ధారించిన పోలీసులు నేడో, రేపో ఆయనకు నోటీసులు ఇవ్వబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆయనను విచారిస్తే మరికొందరి రాజకీయ నాయకుల పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు మూడోరోజు పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. మరో నాలుగు రోజుల కస్టడీ మిగిలి ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్నిస్తున్నారు.




# కానిస్టేబుల్ ఆత్మహత్య!

హైదరాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 07:- నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ బాలేశ్వర్ హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. 1995 బ్యాచ్‌కు చెందిన బాలేశ్వర్ 10వ బెటాలియన్‌లో పనిచేస్తున్నాడు. ఓల్డ్ సిటీలోని హుస్సేనియాలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కబూతర్‌ఖానా పోలీసు పికెట్ వద్ద ఈ తెల్లవారుజామున తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని



ఆత్మహత్య చేసుకున్నాడు.

ఒండు రౌండ్లు ఫైర్ జరిగినట్టు పోలీసులు తెలిపారు. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు గన్ మిస్‌ఫైర్ అయిందా? లేదంటే ఆత్మహత్యా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# వాలంటీర్లకు సీఎం జగన్ గుడ్ న్యూస్

నెల్లూరు మన జనప్రగతి ఏప్రిల్ 07:- మేమంతా బస్సుయాత్రలో సీఎం జగన్‌ను కలిసారు రాజీనామా చేసిన వాలంటీర్లు. వైసీపీ ప్రభుత్వం రాగానే వాలంటీర్లను కంటిన్యూ చేస్తూ తొలి సంతకం చేస్తానన్నారు జగన్ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా స్టే పాయింట్ దగ్గర సీఎం వైయస్ జగన్‌ని రాజీనామా చేసిన వాలంటీర్లు కలిశారు. వారితో అప్యాయంగా మాట్లాడిన జగన్.. అంతా రాజీనామా చేశారా? అని అడిగారు. మన ప్రభుత్వం రాగానే వాలంటీర్ల నియామకంపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు జగన్. బాగా పనిచేశారు కాబట్టే వాలంటీర్లు అంటే చంద్రబాబుకి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని చెప్పారు జగన్. మన ప్రభుత్వం రాగానే ఇప్పటివరకు ఇచ్చిన సేవా మిత్ర, సేవా వజ్ర, సేవా రత్నాలు స్టాండర్డ్ చేస్తానన్నారు సీఎం. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో వాలంటీర్ల రాజీనామా కంటిన్యూ అవుతుంది. మూడురోజుల వ్యవధిలో ఇప్పటికే 159మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఎంపీడీఓ, వార్డు వాలంటీర్ల కమిషనర్ కి రాజీనామా పత్రాలు సమర్పించారు. ఇప్పటివరకూ పెనుగంచిప్రోలులో 100మంది, నందిగామ మండలం మాగల్లులో 27మంది, జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలో 5గురు, జగ్గయ్యపేట మండలంలో 6గురు రాజీనామా చేశారు.వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటానికే రాజీనామాలు చేశామని చెప్పారు. ప్రతిపక్షాలు తమపై విమర్శలు చేయడం నచ్చకే పదవినుంచి తప్పుకుంటున్నాని తెలిపారు. 1వ తారీఖు ఉదయం 5 గంటలకే పెన్షన్ దారులకు పింఛన్ అందిస్తుంటే ఆఆనందం తమకు నచ్చిందన్నారు.



# అలెక్సా సాయంతో కోతులను తరిమిన అమ్మాయికి ఆనంద్ మహీంద్రా ఓపెన్ ఆఫర్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 07:- ఉత్తరప్రదేశ్ కు చెందిన నికిత అనే బాలిక అలెక్సా సాయంతో కోతులను తరిమి ఇంటర్నెట్ సెన్సేషన్ గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడా అమ్మాయికి ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా బంపర్ ఆఫర్ ఇచ్చారు అసలేం జరిగిందంటే.నికిత వయసు 13 ఏళ్లు. ఆమె తన మేనకోడలు వామిక (15 నెలలు)ను ఆడిస్తుండగా ఒక్కసారిగా కోతుల గుంపు వాళ్లింట్లోకి చొరబడింది. ఆ కోతులు ఇంట్లో ఉన్న వస్తువులను చెల్లాచెదురు చేస్తూ, విధ్వంసం సృష్టించాయి ఆ సమయంలో పెద్దవాళ్లెవరూ ఇంట్లో లేరు. ఆ వానరాలు తమ వద్దకు వస్తుండడాన్ని గమనించిన నికిత ఏమాత్రం బయపడకుండా ఎంతో తెలివిగా ఆలోచించింది. ఇంట్లో అలెక్సా (వాయిస్ అసిస్టెంట్) ఉన్న విషయాన్ని గమనించి, కుక్కలాగా మొరగాలి అంటూ అలెక్సా కు కమాండ్ ఇచ్చింది. వెంటనే అలెక్సా స్పీకర్ నుంచి కుక్క అరిచినట్టుగా పెద్ద శబ్దాలు రావడంతో, నిజంగానే కుక్క అరుస్తోందని భావించి కోతులు భయపడి పారిపోయాయి. ఇదీ నికిత సమయస్ఫూర్తికి చెందిన వీరగాథ సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్ గా ఉండే ఆనంద్ మహీంద్రా దృష్టికి ఈ వ్యవహారం చేరింది పాజిటివిటీకి మారుపేరుగా నిలిచే ఆనంద్ మహీంద్రా నికిత వంటి వారిని ప్రోత్సహించడంలో ముందుంటారు ఈ క్రమంలో నికితకు భవిష్యత్తులో తాము ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు ఆ అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత ఏదైనా కార్పొరేట్ సంస్థలో చేరాలనుకుంటే, తమ మహీంద్రా రైజ్ సంస్థ ఆమె కోసం ద్వారాలు తెరిచి ఉంచుతుందని ఆనంద్ మహీంద్రా వివరించారు. ఎప్పుడైనా ఉద్యోగం కావాలనుకుంటే మహీంద్రా రైజ్ లో చేరాలని ఆహ్వానిస్తున్నాం అంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు.



